జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
గురువారం | 5 | ఫిబ్రవరి | 2026 ◆ పేజీలు : 7



## కల్లూరు మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న పొంగులేటి

**కల్లూరు ఫిబ్రవరి 04 ప్రజాజ్యోతి :** ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 20 వార్డుల అభ్యర్థుల తరుపున ప్రచారంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మరియు గృహ నిర్మాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. బుధవారం సాయంత్రం కల్లూరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో ఎందులాపురం ఇన్చార్జిగా బాధ్యతలు వహిస్తున్న తన సొంత నియోజవర్గం అయిన సత్తుపల్లి తొలి కల్లూరు మండలం మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రచార స్టార్ క్యాంపెయిన్ గా రోడ్ షో కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్, టిజిఐడిసి చైర్మన్ మువ్వా విజయ్ బాబు, కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ ఎన్నికల నిర్వహణ స్టీరింగ్ కమిటీ సభ్యులు ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు పసుమర్తి చందర్రావు, ఆధ్వర్యంలో మేజర గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీగా ఏర్పడి నూతనంగా పురపాలక ఎన్నికల బరిలో పార్టీ అభ్యర్థుల గెలుపుకై సాయంత్రం కల్లూరు ఎన్నెస్పీ రోడ్ మొదలుకొని జాతీయ రహదారి అంబేద్కర్ కూడలిలో వరకు కాంగ్రెస్ పార్టీ విజయం కొరకు రోడ్ షో నిర్వహించారు. పొంగులేటి మాట్లాడుతూ నూతనంగా కల్లూరు మున్సిపాలిటీ ఏర్పడి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన పథకాలను వివరించారు. అభివృద్ధిలో భాగంగా మున్సిపాలిటీలో అత్యధిక మెజార్టీతో తమ అభ్యర్థులను గెలుపుకై కృషి చేయాలని మున్సిపాలిటీ అభివృద్ధిలో తమ వంతు ప్రోత్సాహం ఉంటుందని అభ్యర్థులకు ప్రజలకు కార్యకర్తలకు తెలుపుతూ ర్యాలీని కొనసాగించారు. కాంగ్రెస్ పార్టీ తరపున నూతన ఉత్సాహంతో వరవడితో అభివృద్ధికి ప్రజలే గెలుపుకు సాక్ష్యంగా నిలిచేలా ముందుండి నడవాలని కార్యకర్తలకు నాయకులకు సూచించారు. జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కల్లూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి 20 మంది మున్సిపల్ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, కల్లూరు పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు..



## పదవ తరగతి, ఇంటర్ లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి...

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

- ఉన్నత స్థాయికి చేరుకోవడమే తల్లిదండ్రులకు ఇచ్చే అతి పెద్ద బహుమతి
- నాణ్యమైన విద్యతో ప్రభుత్వ గురుకులాలకు పెరుగుతున్న ప్రజాదరణ
- తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో నిర్వహించిన సోషల్ జస్టిస్ డే వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**ఎర్రుపాలెం, ప్రజాజ్యోతి :** పిల్లలు ఉన్నత స్థాయికి చేరుకోవడమే తల్లిదండ్రులకు ఇచ్చే అతిపెద్ద బహుమతి అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. బుధవారం ఎర్రుపాలెం మండలంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. ఎర్రుపాలెం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో నిర్వహించిన తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ముందుగా డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, విద్యార్థినిలతో కలిసి కలెక్టర్ సామాజిక ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కుల వివక్ష లేని సమాజంగా తెలంగాణలో నిర్మించే దిశగా ప్రభుత్వం సామాజిక ఆర్థిక సర్వేను విజయవంతంగా నిర్వహించి, రిపోర్టును ఫిబ్రవరి 4, 2025న అసెంబ్లీలో ప్రవేశ పెట్టిందని అన్నారు. కుల, మత విభేదాలు లేకుండా ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు. గురుకులాల్లో చదివే

మిగతా 2 లో...

## వైరా పురపాలకలో బిఆర్ఎస్ గెలుపు తథ్యం..

- ఇక్కడే ఉంటా పక్కాగా గెలిపిస్తా.. మాజీ మంత్రి పువ్వాడ



2 లో...



## ఆర్టీసీ బస్సు లో ప్రయాణికుడు నగదు మాయం...!

- స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ప్రయాణికుల మొత్తం తనిఖీలు
- బయటపడకపోవటంతో కోదాడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని సూచన

2 లో...

## మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా మాత్రమే రెపరెపలాడాలి...

- ఎమ్మెల్యే రాగమయి
- బి.ఆర్.ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి 50 కుటుంబాలు



## వైరా పురపాలకలో బిఆర్ఎస్ గెలుపు తథ్యం..

- ఇక్కడే ఉంటా పక్కాగా గెలిపిస్తా.. మాజీ మంత్రి పువ్వాడ



**ఖమ్మం వైరా: ఫిబ్రవరి 4 ప్రజా జ్యోతి** వైరా పురపాలక లో బిఆర్ఎస్ గెలుపు తథ్యమని తాను ఇక్కడే ఉండి పక్కాగా గెలిపిస్తానని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. బుధవారం రేచర్ల బజార్లో ఉన్న, కట్ట నరసింహారావు ఇంట్లో జరిగిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో జరిగిన సభలో అజయ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోసపూరితమైన వాగ్దానాలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ఏ ఒక్కటి అమలు చేయలేదని విమర్శించారు. ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలను మోసగించారని దుయ్యబట్టారు. మహిళలకు, వృద్ధులకు, వికలాంగులకు, నిరుద్యోగులకు, రైతులకు, కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ ఉందని ఆ పార్టీ ఓట్లు అడగడానికి వస్తే ప్రజలు నిలదీయాలని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో రైతుబంధు నాట్ల సమయంలో పడితే, కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఓట్లు సమయంలో వేస్తుందని ఎద్దేవా చేశారు. సిపిఎం నాయకులతో కలిసి పాల్గొన్న అంతర్గత సమావేశంలో అనేక సూచనలు అభ్యర్థులకు చెప్పారు. బిఆర్ఎస్ చైర్ పర్సన్ అభ్యర్థి కట్ట స్వరూప రాణి అభ్యర్థిత్వాన్ని పార్టీ ఖరారు చేయడంతో గెలుపు సుమగమైందని అన్నారు. కాంగ్రెస్లో ఉన్న వర్గ పోరు వల్ల బిఆర్ఎస్ కి మరింత బలం సేకురిందని చెప్పారు. అభ్యర్థులు ఇన్చార్జిలు పార్టీ నాయకులు సిపిఎం, సిపిఐ తో కలిసి సమిష్టిగా కృషి చేయాలని , ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన గులాబీ దండతో సమన్వయం చేసుకొని వైరా మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా మాజీ ఎమ్మెల్యే బానోతు చంద్రావతి బిఆర్ఎస్ నాయకురాలు మదన్లాల్ సతీమణి బానోతు మంజుల, నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు, నాయకులు ధూళిపాళ్ల నాగేశ్వరరావు, బిఆర్ఎస్ చైర్పర్సన్ అభ్యర్థి కట్ట స్వరూప రాణి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాణాలు వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ కట్ట కృష్ణార్జునరావు, వర్తక సంఘం అధ్యక్షులు వనమ విశ్వేశ్వరరావు, సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, బిఆర్ఎస్, సీపీఎం, సిపిఐ అభ్యర్థులతో పాటు ఇన్చార్జిలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## 3వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి ఉమాదేవి వినూత్న ప్రచారం..



**ఖమ్మం వైరా: ఫిబ్రవరి 4 ప్రజా జ్యోతి** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో బుధవారం కాంగ్రెస్ అభ్యర్థి బొర్ర ఉమాదేవి వినూత్నంగా ప్రచారం చేశారు. బుధవారం తొలుత రామాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం ప్రచారం ప్రారంభించారు. తనను మూడో వార్డు కౌన్సిలర్ గా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మహిళలు, యువకులు వార్డు ఓటర్లను కలిసి ఇంటింటికి తిరిగి ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ఓ దర్జీ షాపులో ఓట్లు అడుగుతూ వినూత్నంగా తాను కూడా దర్జీగా మారి చేతి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అభ్యర్థితో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభివృద్ధి పథకాలను వివరిస్తున్నారు. వార్డులో తనను గెలిపిస్తే వార్డుని మోడ్రన్ గా తీర్చిదిద్దుతానని ఓటర్లకు చెబుతున్నారు. ఎమ్మెల్యే సహకారంతో వార్డుని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఆధునికరిస్తానని, మౌలిక వసతులు కల్పిస్తానని ఓటర్లకు హామీ ఇచ్చారు. ఇంటింటికి తిరుగుతూ చేతి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అందరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా చూస్తామని వివరించారు, ఇందిరమ్మ ఇండ్లు, రానివారికి రెండోదాప భర్తీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైరా పట్టణ అధ్యక్షులు ఎదునూరు సీతారాములు, వెంకట గౌడ్, పర్సా రవి, భారీగా ఓటర్లు మహిళలు యువకులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా మాత్రమే రెపరెపలాడాలి...

- ఎమ్మెల్యే రాగమయి
- బి.ఆర్.ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి 50 కుటుంబాలు





**సత్తుపల్లి ఫిబ్రవరి03(ప్రజా జ్యోతి)** మున్సిపాలిటీ పై అన్ని వార్డులు అత్యధిక మెజారిటీతో గెలిచి కాంగ్రెస్ జెండా మాత్రమే రెపరెపలాడాలని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. బుధవారం 14వ వార్డులోని పింగళి సామేలు నామినేషన్ దాఖలు చేయటంతో,అవార్డు నుండి 50 కుటుంబాలు బి.ఆర్.ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి ఆమె సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ జెండా వేసి ఆమె పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తక్కువ కాలంలోనే ప్రతి ఒక్కరికి లబ్ది అందిందని, వార్డు జనరల్ అయినా గాని మీలో ఒక్కడు,మీ అందరి మనిషి,మీరు కోరుకున్న వ్యక్తికి కాంగ్రెస్ టికెట్ ఇచ్చామని,గెలిపించే బాధ్యత మీదనే వారికి తెలియజేశారు. మన మనిషి అంటూ ఉంటే అభివృద్ధికి డోకా ఉండదని, ఆయనను హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. మమ్మల్ని నమ్మి మీరు ఎమ్మెల్యేగా గెలిపించినందుకు,మీకు 37 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసామని, సోలార్ లైట్లు,బీటీ రోడ్లు, సిసి రోడ్లు నిర్మించామని, గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మున్సిపాలిటీ ఏర్పడినప్పుడు పారిశుధ్య కార్మికులు ఉద్యోగులుగా మీరే ఉన్నారని, ఇప్పటికి మిమ్మల్ని ఉంచుతున్నామని,ఒక కమిట్మెంట్తో మేము ఉంటామని మా వలన ఎవరైనా లబ్ది పొందాలే కానీ నష్టం జరగకూడదని వివరించారు. గాంధీనగర్ డాక్టర్ మట్టా ఆరోగ్యం గారితో ఎన్నో సంబంధాలు ఉన్నాయని, మా హాస్పిటల్ లో మీరందరూ వైద్యం చేపించుకున్నారని బంధాలను గుర్తు చేశారు. నిరుపేదలకు ఇంటి స్థలాలు కావాలని తెలియజేయగా పక్కన ఉన్న 16 ఎకరాలను మనమే కొనుగోలు చేసి, ఫారెస్ట్ అధికారులకు వేరే స్థలాన్ని చూపిద్దామని, అంతే కాకుండా పాత ఎన్టీఆర్ కెనాల్ పూడ్చివేసి నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇల్లు నిర్మించే బాధ్యత మనదేనని అన్నారు. మన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 200 రేషన్ కార్డులు,సన్న బియ్యం అందించామని, త్వరలో మీ కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని వివరించారు. ప్రతి ఓటరు ఆలోచించి కచ్చితంగా అభివృద్ధి చెందే పార్టీకి ఓటు వేయాలని, కాంగ్రెస్ ప్యానెల్ మాత్రమే గెలవాలని, ఎందుకంటే అభివృద్ధికి ఆటంకం ఉండదని,ఇప్పటికే అభివృద్ధి చేశామని ముందు ముందు ఇంకా సత్తుపల్లి రూపు రేఖలను మార్చే విధంగా అభివృద్ధి చేసి చూపిస్తామని, మన మనుషులు కాబట్టి మన ఇష్టాను రీతిగా అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. అదేవిధంగా హనుమాన్ నగర్ లో ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో పూజల నిర్వహించి హనుమాన్ నగర్లో ప్రచారం ప్రారంభించారు. బి.ఆర్.ఎస్ నుండి కాంగ్రెస్ లోకి వచ్చిన వారిలో ఐ కృష్ణ, వీర్ల కళ్యాణ్,ఐ శ్రీను,జొన్నలగడ్డ రమేష్,జీవన్ కుమార్, రహమతుల్లా, బాలకృష్ణ, మడికే ప్రసాద్,చిల్లపల్లి బాలకృష్ణ, కంచపూడి రమేష్,మహిళలు కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పదవ తరగతి, ఇంటర్ లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి...



(మొదటి పేజీ తరువాయి...)

పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించేందుకు డైట్ చార్జీలను 40 శాతం పెంచడం జరిగిందని, పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన విద్య అందించడం కోసం సమీకృత గురుకులాల నిర్మాణం చేపట్టిందని అన్నారు. సామాజిక న్యాయం ఉన్న సమాజాన్ని తయారు చేసేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో పని చేస్తుందని అన్నారు. ప్రభుత్వం కల్పించే సదుపాయాలను వినియోగించుకుంటూ పిల్లలు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకుంటే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని కలెక్టర్ అన్నారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వం లక్షలు, కోట్ల రూపాయలు ఖర్చు చేసి మంచి విద్యాసంస్థలు ఏర్పాటు చేయడమే కాకుండా విద్యార్థులకు అవసరమైన డైట్, కాస్మొటిక్ ఛార్జీలు, ఇతర మౌళిక వసతులు మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టిందని అన్నారు. ప్రభుత్వ గురుకులాలకు ప్రజల నుంచి మంచి డిమాండ్ ఉందని అన్నారు. మంచి విద్యాసంస్థల్లో నేడు పిల్లలు చదువుతున్నా రని, అనేక ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగైన ల్యాబ్, క్రీడలు ఆడేందుకు వసతులు మన గురుకులాల వద్ద ఉన్నాయని తెలిపారు. పిల్లలు ఉన్నత స్థాయికి చేరుకోవడమే తల్లిదండ్రులకు మనం ఇచ్చే అతి పెద్ద బహుమతి అవుతుందని, భవిష్యత్తులో ఎట్టి పరిస్థితుల్లో రిగ్రెట్ ఫీల్ కాకుండా ఉండాలని అన్నారు. చదువు, క్రీడలు, మనం చేసే పనిలో పిల్లలు తమ ఎనర్జీని 100 శాతం అందించాలని అన్నారు. విజయం వెంటనే రాదని, అనేక ఓటములు, అడ్డంకులను అధిగమిస్తేనే మంచి విజయం సాధ్యం అవుతుందని అన్నారు. రాబోయే 10, ఇంటర్ పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటి చైర్మెన్ బండారు నరసింహారావు, ఎర్రుపాలెం మండల తహసీల్దారు ఉషా శారద , ఎంపిడివో బి. సురేందర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు లో ప్రయాణికుడు రూ.20 వేల నగదు మాయం...!

- స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ప్రయాణికుల మొత్తం తనిఖీలు
- బయటపడకపోవటంతో కోదాడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని సూచన



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 4 ప్రజాజ్యోతి:** వైద్య పరీక్షల నిమ్మిత్తం.... ఖమ్మం హస్పిటల్ కు వెళ్తున్న ప్రయాణికుడు కు చెందిన నగదు మాయమైయ్యాయి. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ప్రయాణికులను తనీఖీ చేయగా... ఆచూకీ దొరకకపోవటంతో కోదాడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసుకోవాలని స్థానిక పోలీసులు సూచించారు...వివరాలు ఇలా ఉన్నాయి. సూర్యాపేట జిల్లా, మునగాల మండలం లోని తాడ్వాయి గ్రామానికి చెందిన వి. సైదులు అనే వ్యక్తి బుధవారం ఖమ్మం లో హస్పిటల్ వైద్య పరీక్షల కోసం వచ్చేందుకు కోదాడ నుంచి ఖమ్మం ఆర్టీసీ బస్సు ఎక్కారు. ఆతను వద్ద రూ.20 వేల నగదు ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని పైనంపల్లి గ్రామం'కు రాగానే జేబులో డబ్బులను చూసుకున్నాడు. కానీ జేబులో డబ్బులు కనిపించలేదు. విషయం ను కండక్టర్ కు చెప్పటంతో బస్సు ను నేరుగా నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ వద్దకు తీసుకొచ్చారు. స్థానిక పోలీసులు విషయం ను తెలుసుకుని ప్రతీ ప్రయాణికుడు ను క్షుణ్ణంగా తనీఖీలు చేశారు. బస్సు అంతా గాలించారు. కానీ డబ్బులు మాత్రం దొరకలేదు. దీంతో బాధితుడు బోరున విలపించారు. కోదాడ బస్సు ఎక్కినందున్న అక్కడ చోరీ ఏమైనా జరిగిందా లేక... జేబులో పర్స్ పడిపోయిందా అనే విషయం ను కోదాడ బస్ డిపో లో సీసీ కెమేరాల ను పరిశీలించి అక్కడే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని స్థానిక పోలీసులు సూచించటంతో బాధితుడు కోదాడ లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లారు.

# ఘనంగా యువనేత తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు





- **శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఉప సర్పంచ్ శ్రీను నాయక్**

**రఘునాథపాలెం ప్రజా జ్యోతి**

యువ నాయకులు తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన.. యంగ్ అండ్ డైనమిక్ లీడర్, యువనేత, డాక్టర్ తుమ్మల యుగేందర్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం నాయకులు, అభిమానులు రఘునాథపాలెం మండలం హరియా తండా గ్రామ ఉపసర్పంచ్ శ్రీను నాయక్, తుమ్మల యుగేందర్ కు శుభాకాంక్షలు తెలియచేస్తూ కేక్ కటింగ్, శాలువాతో సన్మానించి, ఆప్యాయతంగా, ఒకరికి ఒకరు మిఠాయిలు తినిపించడం జరిగింది.ఈ సందర్భంగా ఉప సర్పంచ్ శ్రీను నాయక్ మాట్లాడుతూ. ఖమ్మం ముద్దుబిడ్డ మంత్రి తుమ్మల సమర్ధ వారసుడు, పేదలకు సేవ చేయడంలో తండ్రిని మించిన తనయుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, మన ప్రియతమ నేత, డాక్టర్ తుమ్మల యుగేందర్ ,తండ్రి వరసత్వాన్ని పనికి పుచ్చుకుని నిరంతరం ప్రజా సేవ లో నిమగ్నమైన యుగంధర్ నిండు నూరేళ్లు ప్రజా సేవ లో ఉండలి అని ఆకాంక్షిస్తూ పేర్కొన్నారు. పుట్టినరోజు సందర్భంగా రోగులకు, వృద్దులకు, దివ్యాంగులకు స్వీట్స్, పండ్లు పంపిణీ చేసిన తుమ్మల అభిమానులు.

## అనారోగ్యంతో కేటీపీఎస్ ఉద్యోగి మృతి



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 4 ప్రజా జ్యోతి :** ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని మంగాపురంతండాకు చెందిన తేజావత్ బాస (57) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. మృతుడు కు భార్య, ఇరువురు కుమారులు ఉన్నా రు. మృతు డు పాల్వంచ కేటీపీఎస్ లో జేపీఏ, ఓడీఎస్ అండ్ టీ ఉద్యోగి గా పని చే స్తున్నాడు. ఇటీవల అనారోగ్యంకు గురై బాధపడుతూ మృతి చెందా డు. మరో మూడేళ్ల లో పదవీ విరమ ణ పొందనున్నారు. గ్రామాభివృద్ధి లో కీలకపాత్ర పోషించేవారని స్థానికులు వాపోతున్నారు. ఆయన మృతి వార్త తెలుసుకుని వివిధ శాఖల అధికారులు, స్థానికులు మృత దేహం ను సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ని తెలియజేశారు. నివాళులు అర్పించిన వారి లో సర్పంచ్ ధీరావత్ అశోక రాణి చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, సోసైటీ మాజీ చైర్మన్ బాలాజీ, ట్రాన్స్ కో డీఈఈ ధీరావత్ కోటేశ్వరరావు, తేజావత్ రామదాసు తదితరులు ఉన్నారు.

## మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ అభ్యర్థులనే గెలిపించండి

- **జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్య నారాయణ గౌడ్**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** జిల్లా లోని ఐదు మున్సిపాలిటీలలో నామినేషన్ సజావుగా జరిగిందని, రెబెల్ అభ్యర్థులు అందరికూడా విరమించుకొన్నారని, జిల్లా నాయకులు, ముఖ్య నాయకులు,కార్యకర్తలు,అభిమానులు అందరు సమిష్టిగా కృషి చేయాలని తద్వారా అన్ని మున్సిపాలిటీలలో కాంగ్రెస్ విజయబావుటా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు.ఇప్పటికీ ఏదులాపురం మున్సిపాలిటీలో ఒక వార్డు కౌన్సిలర్ ఏకగ్రీవం ఐనదని, శ్రేణులు అందరు వారి పరిధిలోని ఇంటి ఇంటికి వెళ్లి మన ప్రజాపాలన ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి ఫలాలను ప్రజలకు వివరించాలనికోరారు. జిల్లాలో చాలా వరకు టీడీపీ,సీపీఐ శ్రేణులతో కలిసి ముందుకు సాగుతున్నామని అన్నారు. మన ప్రజాపాలన అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి సల్పుతున్నారని పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్,సన్న బియ్యం,మహిళలకు ఉచిత బస్ ప్రయాణం అదేవిధంగా మహిళలను మహాలక్ష్మలనుచేయాలని డ్వాక్రా గ్రూప్ ద్వారా వడ్డీ లేని రుణాలు,రైతులకు గత ప్రభుత్వం అటకెక్కించిన వ్యవసాయ పరికరాల రాయితీ మరల ప్రవేశ పెట్టారని,పేదలకు విద్యను అందించేందుకు ఇంటిగ్రేటెడ్ స్కూల్స్,గురుకులాలలో నాణ్యమైన మెనూ, ఇతర సౌకర్యాల చార్జీల పెంపు, ప్రతి ఒక్కరికి వైద్యం అందుబాటులో ఉండే విధంగా అన్ని ప్రభుత్వ ఆస్పత్రులను మెరుగు పరుస్తున్నారని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి పాటుబడుతున్న ప్రజా పాలన ప్రభుత్వానికి జిల్లా లోని ఐదు మున్సిపాలిటీలలో కాంగ్రెస్ విజయకేతనం ఎగురవేసి ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని శ్రేణులు అందరు ఐక్యంగా పని చేయాలని కోరారు.

## వికసిత్ భారత్ జాతీయ స్థాయి పోటీలలో మెరిసిన యస్.బి.ఐ.టి. విద్యార్థి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** భారత ప్రభుత్వ యువజన మరియు క్రీడల మంత్రిత్వశాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ 2026 పోటీలలో తమ కళాశాలకు చెందిన సి.యస్.ఈ.. విద్యార్థి కె.శివ కౌశిక్ పాల్గొన్నట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు.జాతీయ స్థాయిలో తమ విద్యార్థి పాల్గొనడం కేవలం తమ కళాశాలకు, ఖమ్మం జిల్లాకు మాత్రమే కాక తెలంగాణా రాష్ట్రానికి గర్వకారణం అని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా విద్యార్థి శివ కౌశిక్ ను కళాశాల యాజమాన్యం,అధ్యాపక బృందం అభినందించారు.2047వ సంవత్సరానికి యువతను శక్తివంతులుగా చేసే ఆశయంతో నిర్వహించే వికసిత్ భారత్ @ 2047 అనే కార్యక్రమంలో భాగంగా తమ కళాశాల భాగస్వామ్యం కావడం హర్షించదగ్గ విషయమని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి తెలిపారు. జిల్లా స్థాయి,రాష్ట్రస్థాయి పోటీలలో విజేతలుగా నిలిచిన 3000 మందిని జాతీయ స్థాయిలో ఐడియా ప్రదర్శించేందుకు ఆహ్వానించారని, ఇందులో తమ విద్యార్థి నిలవడం తమకు గర్వకారణమని కళాశాల వైస్ ఛైర్మన్ కె. శ్రీచైతన్య అభిప్రాయపడ్డారు.వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ (వి.బి.వై.ఎల్.డి) పోటీలకు దేశ వ్యాప్తంగా 50 లక్షల ఐడియాలు సమర్పించారని వీరిలో 3000 మందిని మాత్రమే దేశ రాజధాని ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆహ్వానం అందిందని కళాశాల ప్రిన్సిపాల్ డా జి. రాజ్ కుమార్ తెలిపారు.భారత్ సాఫ్ట్ పవర్ కల్చరల్ డిప్లమసి అండ్ గ్లోబల్ ఇన్ఫ్లుయన్స్ అనే అంశానికి గాను తమ విద్యార్థి కొల్లూరి శివకౌషిక్ ఎంపికైనట్లు తెలిపారు.విద్యార్థిని ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, కళాశాల ఇన్నోవేషన్ సెల్ భాద్యులు డా॥ మురళీమోహన్, పి. అశ్విణి ని ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, సి.యస్.ఈ. విభాగ అధిపతి డా సుప్రియమీనన్ తదితరులు పాల్గొన్నారు.

## శుభ వేడుకలో పాల్గొన్న టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్–2843) జిల్లా నాయకులు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్–2843) ఖమ్మం జిల్లా నాయకులు స్థానికంగా నిర్వహించిన ఓ శుభ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. జిల్లా ఉపాధ్యక్షులు కందరబోయిన నాగకృష్ణ అక్క కంభం శ్రీదేవి, బావ కంభం రాము నివాసంలో మేనల్లుడు శ్రీనివాస్, మేనకోడలు ఝూవేరి ల పంచె కట్టు–ఓణీల శుభ కార్యక్రమానికి జిల్లా నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా చిన్నారిని ఆశీర్వదించిన నాయకులు, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి శుభ సందర్భాలు కుటుంబ బంధాలను మరింత బలపరుస్తాయని, ఆనందాన్ని పరస్పరం పంచుకునే అవకాశం కల్పిస్తాయని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు టి.సంతోష్ చక్రవర్తి, జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, జిల్లా కోశాధికారి అర్వపల్లి నగేష్,టీబీజేఏ ఖమ్మం నగర అధ్యక్షులు ఎలుగోటి వెంకట్ , నగర కోశాధికారి కప్పల మధు, వనం నరేష్,పొదిలపు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## యువనేత తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు

- **పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి**



**సత్తుపల్లి ఫిబ్రవరి04(ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వారి తనయుడు తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలను సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానిక రింగ్ సెంటర్లో భారీ కేక్ కట్ చేసి, అందరికీ మిఠాయిలు పంపిణీ చేసి,ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమె మాట్లాడుతూ రాబోయే ఎన్నికలకు యువ నాయకులు కావాలని, ఇప్పటికే తుమ్మల యుగంధర్ ప్రజలలో ఉంటూ, ప్రజలకు ఏ అవసరాలున్న తీర్చిదిద్దుతున్నారని, యువ నాయకులతో రాజకీయాలు ఇంకా స్పీడ్ గా ఉంటాయని,ఆయనకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మ న్ దోమా ఆనంద్ బాబు, చల్లగుండ్ల నరసింహారావు, గాదె చెన్నారావు, కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, వందనపు సత్యనారాయణ, కొత్తూరు ప్రభాకర్,దొడ్డ శ్రీనివాసరావు, టెక్సమో రెడ్డి, నాయకులు,తుమ్మల అభిమానులు ఉన్నారు.

## మధ్యాహ్న భోజనంలో మెనూ ఖచ్చితంగా అమలు చేయాలి





**నేలకొండపల్లి, ఫిబ్రవరి 4 ప్రజా జ్యోతి :** పాఠశాలలో మధ్యాహ్నం భోజనం లో మెనూ ను ఖచ్చితంగా అమలు చేయాలని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు ఆదేశించారు. మండలం లోని సదాశివాపురం ప్రభుత్వ పాఠశాల ను బుధవారం ఆకస్మికంగా తనీఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం ను చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రభుత్వ ఆదేశాల మేరకు మెనూ అమలు చేయాల్సిందేనన్నారు. నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పాఠశాలలో వెనకబడిన విద్యార్థుల పై ఎక్కువగా ఫోకస్ పెట్టాలని సూచించారు. పదో తరగతి లో నూరు శాతం సాధించేలా కార్యచరణ ను రూపొందిచినట్లు తెలిపారు. వెనకబడిన విద్యార్థుల పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఉపాధ్యాయులు సమన్వయంతో అదనపు తరగతులు నిర్వహించాలని సూచించారు. పరీక్షల సమయం గడువు. దగ్గరకు వస్తున్నందున్న విద్యార్థులను సిద్ధం చేయాలని సూచించారు. విద్యార్థులకు పరీక్షలంటే భయం పోయేలా వారిలో చైతన్యం నింపాలని సూచించారు. టీశాట్ తరగతులు పదో తరగతి విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. సీఎం కఫ్ క్రీడలను విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పల్లా రవికుమార్, ఉపాధ్యాయురాలు సత్యవతి లు ఉన్నారు.

## విద్యార్థుల వైకల్యాల గుర్తింపు శర వేగంగా పూర్తి చేయాలి

- గుర్తింపు ప్రక్రియ పట్ల నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 4 ప్రజా జ్యోతి:**ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులలో ఉన్న వైకల్యాల గుర్తింపు ప్రక్రియ ను శర వేగంగా పూర్తి చేయాలని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు సూచించారు. మండల విద్యా వనరుల కేంద్రంలో బుధవారం స్పెషల్ ఎడ్యుకేటర్స్ తో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రతీ పాఠశాల లో విద్యార్థులను తప్పకుండా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. వారిలో ఉన్న లోపంను గుర్తించి ఆన్లైన్ చేయాలని సూచించారు. మొత్తం 21 మంది రకాల వైకల్యాలు ఉన్నట్లు తెలిపారు. విద్యార్థి లోపం ను గుర్తించిన తరువాత ప్రభుత్వం వారికి అవసరమైన యంత్రాలు, పరికరాలు, నిధులు మంజూరు కానున్నట్లు తెలిపారు. జాతీయ విద్యా 'పరిరక్షణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే సర్వే ను ఉపాధ్యాయులు బాధ్యత గా తీసుకోవాలని సూచించారు. తొలుత ఆయా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల లోపాలను గుర్తించాలని... ఆ తరువాత స్పెషల్ ఎడ్యుకేటర్స్ రెండో విడత లో సర్వే చేసి నిర్ధారిస్తారని పేర్కొన్నారు. మండలంను రాజేశ్వర పురం, చెరువుమాధారం, నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నేలకొండ పల్లి బాలికల ఉన్నత పాఠశాల లను నాలుగు క్లస్టర్స్ గా విభజించినట్లు తెలిపారు. మండలం లోని ప్రాధమిక పాఠశాల లు-40, ప్రాధమికోన్నత పాఠశాలలు-5, ఉన్నత పాఠశాలలు-13 లో సర్వే ను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వే గుర్తింపు లో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో శ్రీనివాసరావు, కృష్ణారావు, నరేష్, సాంబ శివరావు లు ఉన్నారు.

## ఎదులాపురం మున్సిపాలిటీ పీఠం బి ఆర్ఎస్ దే

- నయవంచక కాంగ్రెస్ పార్టీని ఓటుతో బొంద పెట్టండి
- బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి..
- బిఆర్ఎస్ ప్రభుత్వం లోనే గ్రామాలు పట్టణాలు అభివృద్ధి
- ప్రచారంలో భాగంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాజీ ఎమ్మెల్యే కందాల ఘాటైన వ్యాఖ్యలు



**ఏదులాపురం మున్సిపాలిటీ ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికలలో ప్రచార కార్యక్రమంలో భాగంగా 5, 6, మరియు 26 వ వార్డులలో ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జ్ మరియు ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి. ఘాటైన అయిన వ్యాఖ్యలు చేశారు. బి.ఆర్.ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను వారి అమూల్యమైన కారు గుర్తుపై ఓటేసి గెలిపిస్తే.. హామీలు ఇచ్చి అమలు చేయని కాంగ్రెస్ పథకాలపై ప్రజల తరపున ఎప్పటికప్పుడు నిలదీస్తూ పోరాటం కొనసాగిస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట తాళ్లూరి జీవన్ కుమార్, రూరల్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్ మరియు అభ్యర్థులు మరియు నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం

- ఖమ్మం పట్టణంలోని ఎస్.ఆర్ అండ్ బీజీ ఎన్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో జూవాలజీ విభాగం, భాగ్య సెల్ ఆధ్వర్యంలో క్యాన్సర్ పై అవగాహన



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

పీహెచ్ సీ కూసుమంచి వైద్యాధికారి డా. ఈ. సాయి కుమార్ ముఖ్య వ్యక్తిగా హాజరై పవర్ పాయింట్ ప్రదర్శన ద్వారా క్యాన్సర్ గురించి విస్తృతంగా వివరించారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం ఉద్దేశ్యం ప్రజల్లో క్యాన్సర్ పై అవగాహన పెంచడం,వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించడం, సకాలంలో నిర్ధారణ చేసి సరైన చికిత్స అందించడం యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడమేనని అన్నారు.ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా లక్షల మందిని ప్రభావితం చేస్తున్న క్యాన్సర్ ఒక ప్రధాన ప్రజారోగ్య సమస్యగా ఉందని తెలిపారు.అనారోగ్యకరమైన జీవన శైలి,పొగాకు వినియోగం,మద్యం సేవనం, జంక్ ఆహారం, శారీరక చురుకుదనం లేకపోవడం వంటి కారణాలు క్యాన్సర్ కు దారితీస్తాయని వివరించారు. ఆరోగ్యకరమైన ఆహారం, క్రమమైన వ్యాయామం,పొగాకు రహిత జీవనం, అవసరమైన సమయంలో స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనేక రకాల క్యాన్సర్లను ముందుగానే గుర్తించి నియంత్రించవచ్చని చెప్పారు. ఈ సందర్భంగా నివారణే ఉత్తమ చికిత్స అనే అంశాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎం.డి.జకీర్, వైస్ ప్రిన్సిపాల్ డా.సిహెచ్ శ్రీనివాస్, విభాగాధిపతి చంచు రత్నయ్య, భాగ్య సెల్ సమన్వయకర్త బి.వెంకటేశ్వర్లు,డా.ఎం.సునందతో పాటు వైద్య విభాగం వి.సుబ్రహ్మణ్యం డెమో, రమణ డీవీఎల్ఎం, సత్యనారాయణ ఎన్ సీడీ జిల్లా సమన్వయకర్త తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల సాధనకై ఏఐ జే సి టి ఓ పిలుపు మేరకు ఢిల్లీ బయలుదేరిన టీఎస్ యుటిఎఫ్ మధిర డివిజన్ నాయకులు అనుమోలు కోటేశ్వరరావు, నంద్రు వెంకటేశ్వరరావు




**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి :**ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల సాధనకై కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఏఐ జేఏసీ టి ఓ పిలుపు మేరకు చలో ఢిల్లీ కార్యక్రమంలో హాజరగుటకు టీఎస్ యుటిఎఫ్ మధిర డివిజన్ నాయకులు అనుమోలు కోటేశ్వరరావు, నంద్రు వెంకటేశ్వరరావు లు తరలి వెళ్లారు.దేశవ్యాప్తంగా 25 లక్షల మంది ఉపాధ్యాయులు కోరుతున్న ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలని, లక్షలాదిగా ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయులు కోరుకుంటున్నా సిపిఎస్ రద్దు చేయాలని, శాస్త్రీయ విద్యా విధానానికి తూట్లు పొడిచే ఎన్ ఈ పి 2020ల రద్దు చేయాలని, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని, పాఠశాల విలీనం, మూసివేత మానుకోవాలని, ఐటి స్లాబులు సవరించాలని, ప్రైవేట్ ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయులకు పనికి తగ్గ వేతనం ఇవ్వాలని తదితర డిమాండ్ల సాధన లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇప్పటికే రైలు మార్గం ద్వారా అనేకమంది తరలి వెళ్లారు తాజాగా మధిర డివిజన్ నాయకులు బయలుదేరారు. లక్ష్యసాధన దిశగా పోరాటం కొనసాగాలని ఢిల్లీ బయలుదేరుతున్న ఉపాధ్యాయులను ఉద్దేశించి స్థానిక టీఎస్ యుటిఎఫ్ మధిర డివిజన్ నాయకులు షేక్ నాగూర్ వలి, కంచర్ల శ్రీనివాసరావు, ఎం వినోద రావు, బండారు నాగరాజు, ఇర్రి వీరయ్య షేక్ ఇబ్రహీం , బి చెన్నయ్య, నీలం సైదారావు, రావిరాల భరత్ కుమార్, కారుమంచి జీవనబాబు, మోదుగుల సతీష్ లు అన్నారు. జాతీయస్థాయిలో జరుగుతున్న ఈ పోరాటం విజయవంతం కావాలని అకాంక్షించారు.

## ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి పట్టం కట్టండి



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ప్రచారంలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్ మేనిఫెస్టో ప్రకారం మాట తప్పకుండా ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రభుత్వ ఖజానా లోటు బడ్జెట్ లో ఉన్నప్పటికీ తెలంగాణ ప్రజల సంక్షేమం అభివృద్ధి కి పట్టం కట్టిన రేవంత్ ప్రభుత్వం చేస్తున్న కృషిని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను.. గెలిపించవలసిందిగా మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. నూతనంగా ఏర్పడిన ఏదులాపురం మున్సిపాలిటీ తొలిసారిగా జరుగుతున్న ఎన్నికల ప్రచారం నిమిత్తం మున్సిపాలిటీ పరిధిలోని వెంకటగిరి, గుర్రాలపాడు తదితర గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం బుధవారం నాడు మేకల మల్లిబాబు యాదవ్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రియతమ గౌరవనీయులైన మంత్రివర్యులు, తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి కోరిక మేరకు పాలేరు నియోజకవర్గం లోని 12 గ్రామాలలో అభివృద్ధి కోసం ఏదులాపురం మున్సిపాలిటీ ఏర్పడిందని, తొలిసారిగా జరుగుతున్నఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం తధ్యమని, ఆకాంక్షించారు. మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఫ్రీ బస్సు పథకం, ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇండ్లు, రైతుబంధు పథకం, రేషన్ కార్డుల పంపిణీ, లాంటి కార్యక్రమాలు తెలంగాణ ప్రజలు అందరికీ రాజకీయా లకతీతంగా, వర్గాలకతీతంగా ప్రతి వ్యక్తికి చేరేటట్లుగా ప్రభుత్వం పని చేస్తున్నదని, గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం కేవలం తమ పార్టీ వారికే పని చేసిందని, దాదాపు పది సంవత్సరాలపాటు అరాచక అవినీతి, దోపిడీకి తెలంగాణ గురైందని, మళ్లీ అలాంటి పొరపాట్లు చేయకుండా విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాల్సిందిగా అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం ఏడవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిబుర్ర మహేష్ యాదవ్ మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కర్లపూడి భద్రకాళి, మాజీ సర్పంచ్ బొల్లం ధనమ్మ , బొల్లం వెంకన్న, దాసరి బోర్రయ్య ఏదులాపురం మున్సిపాలిటీ యాదవ సంఘం అధ్యక్షులు నెత్తి కొప్పుల గోపరాజు, మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు, మాదరబోయిన శ్రీనివాసరావు గజ్జి సూర్యనారాయణ, మెండే వెంకటేష్ బుర్ర రాధాకృష్ణ, బొల్లినేని నవీన్ మరియు తదితర యాదవులు బంధుమిత్రులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## పాఠశాలకు బీరువా వితరణ చేసిన మధుబాబు



**సత్తుపల్లి ఫిబ్రవరి04(ప్రజా జ్యోతి):**మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల పాత హరిజనవాడ ప్రాథమిక పాఠశాల బీరువా అవసరం ఉండటంతో, గమనించిన మాజీ వైస్ ఎంపీపీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) వారి తనయుడు దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) బుధవారం బీరువాను వితరణగా యూత్ సభ్యులు పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా మధు బాబు మాట్లాడుతూ పాఠశాలకు అండగా ఉంటానని, గతంలో కూడా చిన్నారులకు నోట్ బుక్స్ పంపిణీ చేశానని, తల్లిదండ్రులు తమ పిల్లలను విధిగా చదివించి, ఉన్నత శిఖరాలకు చేరుకునే విధంగా తోడ్పాటు ఇవ్వాలని అన్నారు. గంగారం గ్రామానికి అండగా మేమున్నామని,ఎవరికి ఎటువంటి ఇబ్బంది లేకుండా అందరికీ తోడుగా ఉంటామని తెలియజేశారు.

# గురుకుల పాఠశాల మరియు కళాశాల ప్రధాన సమస్యలపై స్పందించిన జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ కు కృతజ్ఞతలు తెలియజేసిన పేరెంట్స్ కమిటీ



ఎర్రుపాలెం, ప్రజాజ్యోతి మండల సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలను ఖమ్మం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ఐ ఏ ఎస్ సందర్శించడం జరిగింది అందులో భాగంగా గత పేరెంట్స్ కమిటీ చైర్మన్ మరియు సభ్యులు ఈ గురుకులంలో ప్రధాన సమస్య గురుకులం లో శునకాల స్వైర విహారం అనే ప్రజా జ్యోతి న్యూస్ పేపర్ శీర్షిక ను కలెక్టర్ కి చూయించి ఆ శునకాల బారిన పడి పిల్లలు పడుతున్న ఇబ్బందులు వివరించగా వాటిని యుద్ధ ప్రాతిపదికన పట్టించాలని సమస్యని పరిష్కరించాలనీ ఆదేశించారు అదేవిధంగా స్కూల్ ప్రాంగాణంలో వున్న గడ్డి చెట్ల వల్ల పాములు సంచరించడం అలాగే ఈ విద్యాసంవత్సరం సుమారు 40 మంది పిల్లలను ఎలుకలు కరవడం జరిగింది అని వారి దృష్టికి తీసుకు వెళ్లగా స్పంధించిన కలెక్టర్ 2 లక్షల రూపాయలు మంజూరు చేస్తానని తక్షణం పరిసరాలు శుభ్రం చేయించాలని ఆదేశించారు అలానే పాముల సంచారానికి మరో ప్రధాన సమస్య ఈ ప్రాంగనంలో వున్న పల్లె ప్రకృతి వనం కాగా అట్టివిషయాన్ని కూడా వారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది అలానే ఈ విద్యా సంవత్సరం ఇప్పటి వరకు స్కూల్ డ్రెస్సులు రాలేదని పోయిన సంవత్సరం ఇచ్చిన స్కూల్ డ్రెస్సులను ఇప్పటికి వాడుతున్నారని కొందరరివి చిరిగి పాడవగా వాటినే వాడుతూ ఇబ్బంది పడుతున్నారని వారిదృష్టికి తీసుకు వెల్లడం జరిగింది అలాగే స్కూల్ ఎదురుగా మెయిన్ రోడ్డు వైపు ప్రహరీ గోడ ఎత్తు తక్కువగా ఉండడం తో ఆడ పిల్లల భద్రత దృష్ట్యా ఎత్తు పెంచాలని కోరడం జరిగింది ఈ సందర్భం గా గురుకుల పరిసరాలను బాగు చేయించ దానికి తక్షణం 2 లక్షల రూపాయలు మంజూరు చేసి ఇక్కడ సమస్యల పరిస్కారం దిశగా ఆదేశాలు జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గౌరవ కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ఐ ఏ ఎస్ గారికి పేరెంట్స్ తరుపున ధన్యవాదములు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పేరెంట్స్ పొట్టపింజర చిట్టిబాబు సగ్గుర్తి ముత్యాల రావు ముల్లంగి లాజర్ ఇనపనూరి నాగేశ్వర్ రావు మొదుగు రాజు లు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యం..

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఎర్రుపాలెంలో 50 పడకల హెల్త్ కమ్యూనిటీ సెంటర్ పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ఎర్రుపాలెం, ప్రజాజ్యోతి మండల కేంద్రంలో అత్యాధునిక వైద్య వసతులతో నూతనంగా నిర్మిస్తున్న 50 పడకల హెల్త్ కమ్యూనిటీ సెంటర్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి క్షేత్రస్థాయిలో బుధవారం తనిఖీలు చేశారు. నిర్మాణ పనుల పురోగతిని పరిశీలిస్తూ, పనులు నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు సులభంగా, సమర్థవంతంగా వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. నూతన హెల్త్ కమ్యూనిటీ సెంటర్ అందుబాటులోకి వస్తే, పరిసర గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని అన్నారు. మాతృశిశు సంరక్షణ, అత్యవసర వైద్యం, సాధారణ చికిత్సలు, ల్యాబ్ సేవలు తదితర అన్ని సదుపాయాలు ఈ కేంద్రంలో కల్పించనున్నట్లు తెలిపారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి లోపాలు లేకుండా నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అవసరమైన మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే, పనుల పురోగతిపై తరచూ నివేదికలు సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్ గౌడ్, వైద్య శాఖ ఇ ఇ ఉమామహేశ్వర రావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మర్లపాడు రింగ్ సెంటర్ లో ఘనంగా జరిగిన యువనేత యుగంధర్ జన్మదిన వేడుకలు



వేంసూరు ఫిబ్రవరి04(ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వారి తనయుడు తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలను మర్లపాడు రింగ్ సెంటర్ లో వేంసూరు మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరిపారు మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానిక రింగ్ సెంటర్లో భారీ కేక్ కట్ చేసి, అందరికీ మితాయిలు పంపిణీ చేసి, ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, తుమ్మల అభిమానులు ఉన్నారు.

# 7వ వార్డులో హోరెత్తుతున్న కాంగ్రెస్ ప్రచారం..



ఖమ్మం వైరా: ఫిబ్రవరి 4 ప్రజా జ్యోతి వైరా మున్సిపాలిటీ పరిధిలోని 7వార్డులో బుధవారం కాంగ్రెస్ అభ్యర్థి పనితి సైదులు గెలుపుని కాంక్షిస్తూ ఆ పార్టీ టిడిపి, సీపీఐ తో కలిసి జోరుగా ప్రచారం చేస్తున్నారు. సైదులుతోపాటు మహిళలు యువకులు ఏడవ వార్డు ఓటర్లను కలిసి ఇంటింటికి తిరిగి ఓట్లు అభ్యర్థిస్తున్నారు. బుధవారం నిర్వహించిన ప్రచారంలో అభ్యర్థితోపాటు టిడిపి డివిజన్ కార్యదర్శి చెరుకూరి చలపతి పాల్గొన్నారు ఈ సందర్భంగా సైదులు కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి పథకాలను వివరిస్తున్నారు. వార్డులో తనను గెలిపిస్తే వార్డుని మోడ్రన్ గా తీర్చిదిద్దుతానని ఓటర్లకు చెబుతున్నారు. ఇంద్రమ్మ ఇల్లు రాని వాళ్ళకి రెండోదాప వచ్చే, ఇళ్లల్లో ఇప్పిస్తానని విజ్ఞప్తి చేస్తున్నారు. ఎమ్మెల్యే సహకారంతో వార్డుని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని గత ఐదేళ్లలో తాను వార్డును అభివృద్ధి చేసినప్పటికీ ఇంకా ఆధునికరిస్తానని, మౌలిక వసతులు కల్పిస్తానని ఓటర్లకు హామీ ఇస్తున్నారు. ఇంటింటికి తిరుగుతూ చేతి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అందరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా చూస్తామని వివరించారు, ఇందిరమ్మ ఇండ్లు, రానివారికి రెండోదాప భర్తీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భారీగా ఓటర్లు మహిళలు యువకులు తెలుగుదేశం సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# జోరు ప్రచారంలో 13వ వార్డు మెంబర్... ఉప్ప నాగమణి

- ప్రజాసేవకు కట్టుబడి ఉంటాను ఆదరించి, గెలిపించండి...



సత్తుపల్లి ఫిబ్రవరి04 (ప్రజాజ్యోతి) మున్సిపల్ ఎలక్షన్లో భాగంగా రోజురోజుకి ప్రచార వూపు అందుకుంటున్న నేపథ్యంలో ప్రజాసేవ చేసేందుకు కాంగ్రెస్ అధిష్టానం,13వ వార్డు ప్రజలు అవకాశం ఇచ్చినందుకు నేను ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటూ, వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని, అందరికీ అందుబాటులో ఉంటూ అధిష్టానం,పెద్దలు సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు అందరి సహాయ సహకారాలతో బుధవారం ప్రచారం జోరుగా ఊపు అందుకుంది. ఈ సందర్భంగా ఉప్పు నాగమణి వార్డుల్లో కలియ తిరుగుతూ ప్రచారాన్ని ప్రారంభించారు. గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ పరిపాలన గురించి వివరిస్తూ,అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరు ఆశీర్వదించి, అందరి నిర్ణయంతో గెలిపిస్తే వార్డును అభివృద్ధిలో, అందరి సమిష్టి కృషితో అభివృద్ధి చేద్దామని,ప్రతి ఒక్కరిని వేడుకొన్నారు. మీ అమూల్యమైన ఓటు హస్తం గుర్తుపై వేసి గెలిపించాలని అత్యధిక మెజారిటీ స్థానిక ఎమ్మెల్యేకు అందించాలని ఆమె ప్రజలకు విన్నవించారు. ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని సమస్యలు లేని జవహర్ నగర్ ను, అభివృద్ధిలో ముందు ఉంచుతానని ప్రచార సాగించారు. ఇప్పటికే జవహర్ నగర్ కు మంచి అభివృద్ధి జరిగిందని ఇంకా అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అభివృద్ధి చేసే వారికి సహకరించాలని ఓటర్ మహాశయులకు విన్నవించుకున్నారు. ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు, మహిళలు, వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జవహర్ నగర్ కొమ్మేపల్లి కాలనీలో ముమ్మరంగా ప్రచారాన్ని సాగించి, ప్రతి ఒక్కరిని పరిచయం చేసుకుంటూ గెలుపే లక్ష్యంగా ప్రచారం సాగించారు. ఆమె వెంట కాంగ్రెస్ నాయకులు జవహర్ నగర్ వాసులు అభిమానులు ముమ్మరంగా పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలను కాలనీలో అట్టహాసంగా కేకు కట్ చేసి, అందరికీ మితాయిలు పంపిణీ చేసి, ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# 6వ వార్డులో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



ఖమ్మం వైరా: ఫిబ్రవరి 4 ప్రజా జ్యోతి వైరా మున్సిపాలిటీ పరిధిలోని 6వార్డులో బుధవారం కాంగ్రెస్ అభ్యర్థి పాప చంద్రకళ గెలుపుని కాంక్షిస్తూ ఆ పార్టీ టిడిపి, సీపీఐ తో కలిసి జోరుగా ప్రచారం చేస్తున్నారు. చంద్రకళతో పాటు మహిళలు యువకులు వార్డు ఓటర్లను కలిసి ఇంటింటికి తిరిగి ఓట్లు అభ్యర్థిస్తున్నారు. బుధవారం నిర్వహించిన ప్రచారంలో అభ్యర్థితోపాటు మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభివృద్ధి పథకాలను వివరిస్తున్నారు. వార్డులో తనను గెలిపిస్తే వార్డుని మోడ్రన్ గా తీర్చిదిద్దుతానని ఓటర్లకు చెబుతున్నారు. ఎమ్మెల్యే సహకారంతో వార్డుని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఆధునికరిస్తానని, మౌలిక వసతులు కల్పిస్తానని ఓటర్లకు హామీ ఇస్తున్నారు. తాను డాక్టర్గా అనేక సేవలు అందించాలని స్వచ్ఛంద సంస్థ ద్వారా కూడా నిరుపేదలకు సేవ చేసామని చెప్పారు. కాపా మురళి కృష్ణ మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ద్వారా నిరుపేద విద్యార్థులకు వికలాంగులకు అనాథలకు అనేక సేవా కార్యక్రమాలు చేశామని భవిష్యత్తులో కూడా చేస్తామని అన్నారు ప్రత్యేకంగా వార్డు అభివృద్ధి కోసం వార్డు సంక్షేమం కోసం పనిచేస్తామన్నారు.ఇంటింటికి తిరుగుతూ చేతి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అందరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా చూస్తామని వివరించారు, ఇందిరమ్మ ఇండ్లు, రానివారికి రెండోదాప భర్తీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భారీగా ఓటర్లు మహిళలు యువకులు తెలుగుదేశం సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

## గెలుపు దిశలో 7వ అభ్యర్థి...నసిమా ప్రచారం

- కాంగ్రెస్ అభివృద్ధి,సంక్షేమ పథకాలు గెలిపిస్తాయి నసిమా షరీఫ్



**సత్తుపల్లి ఫిబ్రవరి04(ప్రజా జ్యోతి )** సత్తుపల్లి మున్సిపాలిటీ ఎలక్షన్లో భాగంగా రోజురోజుకీ ఎలక్షన్ రాజకీయ వేడి పుట్టిస్తుంది. 7వ వార్డులో స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, కాంగ్రెస్ పెద్దలు అధిష్టానం అండదండలతోటి నసిమా షరీఫ్ నామినేషన్ దాఖలు చేశారు.వీరు ఎన్నో సంవత్సరాల నుంచి ప్రజలకు సేవ చేస్తూ, ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ,మంచికి,చెడుకు వారికి తోడుగా ఉంటూ, వారి అవసరాలకు అనుగుణంగా, సహాయ సహకారాలు అందిస్తూ వార్డు ప్రజలకు తోడుగా ఉంటున్నారు. ఈ సందర్భంగా ఆమె కాంగ్రెస్ పెద్దలు వార్డు ప్రజలతో కలిసి ముమ్మరంగా ప్రచారాన్ని ప్రారంభించారు. ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ అందించే అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరిస్తూ, నిరుపేదల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, కరోనా వంటి విపత్కర సమయాలలో మా కుటుంబం ఎంతోమందికి నిత్యవసర సరుకులు పంపిణీ చేసిందని, రాజీవ్ కాలనీలో ఎవరికి ఎటువంటి ఇబ్బంది ఉన్న అందరి సహాయ సహకారాలు తీసుకొని అండగా మేమున్నాము అంటూ భరోసా కల్పించి, ఎటువంటి ఇబ్బందులు లేకుండా తోడుగా ఉంటున్నామని ప్రజా సేవ చేసేందుకు అధిష్టానం, పెద్దలు అవకాశం కల్పించారని,వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉంటూ, ప్రతి ఒక్కరికి సహాయంగా ఉంటానని,ఎటువంటి ఇబ్బంది కూడా రానీయనని మీరందరూ నన్ను ఆదరించి గెలిపిస్తే,మరింత సేవలు చేస్తానని, పెద్దల ఆశీస్సులు ఉన్నాయని అభివృద్ధిలో ముందు ఉంచుతానని, ఏ నిర్ణయం తీసుకున్న అందరూ కలిసి సమిష్టిగా అభివృద్ధి చేసే విధంగా నిర్ణయం తీసుకుందా మని,హస్తం గుర్తుపై మీ ఓటు వేసి మంచి మెజారిటీతో గెలిపించాలని, కాంగ్రెస్ అందించే అభివృద్ధి సంక్షేమ పథకాలు గడపగడపకు వివరిస్తూ, అందరితో మాట్లాడుతూ అభివృద్ధికి తోడుంటాను, ఆశీర్వదించండి అంటూ ప్రచారాన్ని జోరుగా సాగించారు. మీరందరూ కచ్చితంగా గెలిపించి రాజీవ్ కాలనీ అభివృద్ధి,పురోగతిని మార్చుకుందామని, మీలో ఒకరిగా ఆశీర్వదించి,మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరినారు. ఆమె వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.రోజు, రోజుకు ఎలక్షన్ దగ్గర పడుతుండటంతో గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## 9వ వార్డులో జోరుగా సాగుతున్న కాంగ్రెస్ ప్రచారం



**ఖమ్మం వైరా: ఫిబ్రవరి 4ప్రజా జ్యోతి** వైరా మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదవ వార్డులో బుధవారం కాంగ్రెస్ అభ్యర్థి కట్ల సంతోష్ గెలుపుని కాంక్షిస్తూ ఆ పార్టీ ప్రచారాన్ని ప్రారంభించారు. మహిళలు యువకులు చేరుకొని మధిర రోడ్లో ఏర్పాటుచేసిన ఎన్నికల కార్యాలయం నుండి ప్రచారం ప్రారంభించారు. కట్ల సంతోష్ ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను చేతి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. పీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు పాల్గొని వాటరులుతో మాట్లాడారు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. చేతి గుర్తుకు ఓటేసి కట్ల సంతోషిని అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సంతోష్ గెలిస్తే వార్డుని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే గారి సహకారంతో వార్డు స్వరూపాన్ని మార్చేస్తామని, అందరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా చూస్తామని వివరించారు, ఇందిరమ్మ ఇండ్లు, రానివారికి రెండోదాప భర్తీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యదేవర శ్రీధర్, కృష్ణ, చెరుకూరి కిరణ్, మహిళలు యువకులు తొమ్మిదవ వార్డు వాటర్లు పాల్గొన్నారు.

## స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో
# ఘనంగా జాతీయ బాలిక దినోత్సవ వేడుకలు

- ఆడపిల్లలు ధైర్యంగా ముందడుగు వేస్తే ఏదైనా సాధించవచ్చ ఆకాశమే హద్దు
- అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ఖమ్మం ఐ డి ఓ సి కలెక్టరేట్‌లో స్త్రీ, శిశు, దివ్యాంగ, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ అధికారి డా. వేల్పుల విజేత నేతృత్వంలో జాతీయ బాలిక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ హాజరై, బాలికల హక్కులు, రక్షణ, సాధికారతపై అద్భుతమైన సందేశాన్ని అందించారు.చిల్డ్రన్స్ హోమ్ – బాలల సదనం నుంచి వచ్చిన చిన్నారులు వెల్‌కమ్ డాన్స్‌తో ముఖ్య అతిథులను ఘనంగా స్వాగతించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. కే.జీ.బీ.వి విద్యార్థినులు గుడ్ టచ్ – బ్యాడ్ టచ్” అంశంపై ప్రదర్శించిన అవగాహన స్కిట్ అందరినీ ఆకట్టుకుని,ఆలోచింపజేసింది.అంగన్‌వాడీ చిన్నారులు నిర్వహించిన వెల్ బేబీ షో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.పాటలు,ఆటలు,జిల్లాలు, రాష్ట్రాల పేర్లు,అధికారుల పేర్లు చెప్పుతూ తమ ప్రతిభను ప్రదర్శించిన విధానం అందరినీ మంత్రముగ్ధులను చేసింది.ముఖ్యంగా వారి జ్ఞాపకశక్తి అదనపు కలెక్టర్ శ్రీజ ను విశేషంగా ఆకర్షించింది.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్రీజ మాట్లాడుతూ,ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందుండాలి. తల్లిదండ్రులు చిన్ననాటి నుంచే అమ్మాయి– అబ్బాయి అనే తేడా లేకుండా సమాన విలువలు,నైపుణ్యాలు నేర్పాలి. బాల్యదశ నుంచే ధైర్యంగా, బాధ్యతగా జీవితం ఎదుర్కొనేలా మార్గనిర్దేశం చేయాలి. జిల్లాలో చిన్నారి ప్రోగ్రామ్ ద్వారా బాలికల రక్షణకు చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయం” అని ప్రశంసించారు. జిల్లా సంక్షేమ అధికారి వేల్పుల విజేత మాట్లాడుతూ,బేటీ బచావో – బేటీ పడావో కేవలం నినాదం కాదు.ఆడపిల్లలను కాపాడుతూ,చదివించి, ఉన్నత స్థాయికి చేర్చడమే మా లక్ష్యం.మా శాఖ ద్వారా ప్రతి బాలికకు భద్రత, రక్షణ, మద్దతు అందిస్తూ లక్ష్య సాధనకు భరోసాగా నిలుస్తాం అని తెలిపారు.ఈ సందర్భంగా కేజీబీవీ,ట్రైబల్ వెల్ఫేర్,మైనారిటీ వెల్ఫేర్ గురుకులాలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థినులు ఉత్తేజభరితమైన ప్రసంగాలు చేశారు. వివిధ పాఠశాలల విద్యార్థినుల నృత్యాలు, పాటలు కార్యక్రమానికి మరింత శోభను చేకూర్చాయి. నిరుపేద కుటుంబానికి చెందిన, తండ్రి లేకుండా తల్లితో కలిసి కష్టాల్లో చదువుతూ ప్రతిభ కనబరుస్తున్న ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల విద్యార్థిని కె.ఐశ్వర్యకు రూ.10,000ల ప్రోత్సాహక చెక్కును అదనపు కలెక్టర్ శ్రీజ మేడం చేతుల మీదుగా అందజేశారు. ఖమ్మం జిల్లా కేజీబీవీలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలల విద్యార్థినులకు చదువు, క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు సర్టిఫికెట్లు, మెమెంటోలు అందజేశారు.అనంతరం జిల్లా అధికారులు, సీడీపీఓలను జిల్లా సంక్షేమ అధికారి సన్మానించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ గుంటుపల్లి భారతీ రాణి, సభ్యులు శ్రీ లక్ష్మణ్ , అన్ని ప్రాజెక్టుల సీడీపీఓలు బాల త్రిపుర సుందరి,మెహరున్నీసా, దయామణి, కవిత, కమల ప్రియా, వీరభద్రమ్మ, శారదశాంతి, రత్నకుమారి, నవ్యశ్రీ, వివిధ ప్రాజెక్టుల సూపర్వైజర్లు, జి సి డి ఓ రూబీ, డీసీపీఓ విష్ణువందన ,సఖి, డీ.వీ యాక్ట్,బాలల సదనం, వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్, పోషణ అభియాన్,మహిళా శక్తి కేంద్రం కోఆర్డినేటర్ సమ్రీన్, ఇతర అధికారులు,సిబ్బంది, వివిధ పాఠశాలల నుంచి వచ్చిన సుమారు 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# మీలో ఒకరిగా ఆశీర్వదించండి గెలిపించండి... జొన్నలగడ్డ

- 16 వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థిగా జొన్నలగడ్డ శ్రీను
- అభివృద్ధిలో వార్డును ముందు ఉంచుతాను





**సత్తుపల్లి ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి)** సత్తుపల్లి మున్సిపాలిటీ 16వ వార్డు అభ్యర్థిగా జొన్నలగడ్డ శ్రీనివాసరావు (దేవి స్వీట్స్ )స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు,పట్టణ కాంగ్రెస్ పెద్దలు,నాయకులు అండదండలతో నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ అభ్యర్థి జొన్నలగడ్డ శ్రీనివాసరావు ఇంటింటికి తిరుగుతూ ప్రచారాన్ని మొదలుపెట్టారు. ప్రతి ఒక్కరిని పలకరిస్తుంది వారు చేస్తున్న పనికి తోడుగా ఉంటూ ప్రచారాన్ని ప్రారంభించారు.డోర్ టు డోర్ ప్రచారం చేసుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ, అభివృద్ధి చేసే వారికి ఓటు వేయాలని, కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమైతుందని, ప్రతి నిరుపేద కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే అభివృద్ధి చెందే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, వార్డు ప్రజలందరూ ఆశీర్వదించి,అభినందించి గెలిపిస్తే ఇంకా మెరుగైన సేవలు చేస్తానని, అభివృద్ధిలో ముందు ఉంచుతానని,ఓటర్ మహాశయులకు వేడుకొన్నారు. తొలిసారి ప్రజలకు సేవ చేసే అవకాశం భాగ్యం కల్పించిన పెద్దలకు అభినందనలు తెలియజేశారు. ప్రతి ఒక్కరు ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. మీలో ఒకడిగా ఆశీర్వదించండి, అభినందించండి గెలిపిస్తే వార్డు అభివృద్ధిలో ముందు ఉంచుతానని ప్రతి ఒక్కరికి తెలిపారు. వార్డు అభివృద్ధి కోసం అందరం కలిసి సమిష్టి నిర్ణయాలతో ముందుకు నడిపించుదామని, మీరందరూ ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు,అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

# జన్మదినం కాదు.. జనసేవా పండుగ

- తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు
- ఖమ్మంలో జనసంద్రమైన సేవా సంబరాలు
- ఖమ్మం నగరమంతా కాంగ్రెస్ ఉత్సవ వాతావరణం
- అర్ధరాత్రి నుంచే వేడుకలు ప్రారంభం
- డివిజన్ డివిజన్‌కు కేక్ కటింగ్ కార్యక్రమాలు
- మెగా రక్త దాన శిబిరం విజయవంతం.వందల మంది రక్త దానం..యువసేన ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాల వెల్లువ
- దేవాలయాల్లో,ప్రార్థన మందిరాల్లో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు
- ఆసుపత్రులు, అనాథాశ్రమాల్లో సేవా దానం
- ప్రజల గుండెల్లో నిలిచిన తుమ్మల యుగంధర్ పేరు
- ఉత్సవంగా మారిన జన్మదిన వేళ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఖమ్మం నగరంలో బుధవారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.నగరమంతా పండుగ వాతావరణాన్ని తలపించేలా కార్యకలాపాలు కొనసాగాయి.కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని సంబరాలు నిర్వహించారు. ప్రతి డివిజన్‌లో యువత ఉత్సాహంగా వేడుకలు జరిపారు. తుమ్మల యుగంధర్ పేరుతో నినాదాలు మార్మోగాయి. అభిమానులు భారీగా చేరి జన్మదినాన్ని పండుగలా తీర్చిదిద్దారు. నాయకుడి పట్ల ఉన్న అభిమానాన్ని ప్రజలు ఈ వేడుకల ద్వారా చాటారు. తుమ్మల యుగంధర్ సామాజిక సేవల పట్ల ఉన్న నిబద్ధతను గుర్తు చేశారు. నగరమంతా కాంగ్రెస్ జెండాలతో కళకళలాడింది. తుమ్మల యుగంధర్ జన్మదినం ఖమ్మానికి ప్రత్యేక గుర్తింపునిచ్చింది.డివిజన్ డివిజన్‌లో కేక్ కట్ ఖమ్మం నగరంలోని అన్ని డివిజన్లలో తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. యువకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. తుమ్మల యువసేన నాయకుల ఆధ్వర్యంలో కార్యక్రమాలు సాగాయి. ప్రతి డివిజన్‌లో పెద్ద కేక్‌లను కట్ చేసి సంబరాలు చేశారు. యువతలో తుమ్మల యుగంధర్ పట్ల ఉన్న అభిమానాన్ని ఇది ప్రతిబింబించింది. నాయకుడి సేవలను గుర్తు చేస్తూ ప్రసంగాలు చేశారు. పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషిని కొనియాడారు. తుమ్మల యుగంధర్ యువతకు ఆదర్శమని పలువురు అభిప్రాయపడ్డారు. కార్యకర్తల్లో ఉత్సాహం ఉరకలేసింది. జన్మదిన వేడుకలు రాజకీయ ఐక్యతకు నిదర్శనంగా నిలిచాయి.

### ప్రార్థనలతో ఆయురారోగ్య ఆకాంక్ష

తుమ్మల యుగంధర్ ఆయురారోగ్యాలతో ఉండాలని అభిమానులు భగవంతుని ప్రార్థించారు. నగరంలోని అన్ని దేవాలయాలు ప్రార్థనా మందిరాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. చర్చిలు,మసీదులు సహా అన్ని ప్రార్థన స్థలాల్లో ప్రార్థనలు చేశారు. నాయకుడికి మంచి ఆరోగ్యం ప్రసాదించాలని కోరుకున్నారు.తుమ్మల యుగంధర్ ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఆయన దీర్ఘాయుష్షుతో రాజకీయ జీవితంలో మరింత ఎదగాలని కోరారు. ఈ ప్రార్థనలు అభిమానుల ఆత్మీయతను చాటాయి. ప్రజల గుండెల్లో తుమ్మల యుగంధర్ స్థానం ఎంత లోతైనదో స్పష్టమైంది. జన్మదినం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.

### ఆసుపత్రుల్లో మానవీయ సేవ

తుమ్మల యుగంధర్ జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో గుర్తు చేశారు. నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో మెగా రక్త దాన శిబిరం యూత్ కాంగ్రెస్ నాయకులు అధ్వర్యంలో నిర్వహించారు.. వందలమంది యువత రక్త దానం చేసి అభిమానం ను చాటుకున్నారు.రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. రొట్టెలు అందజేసి మానవీయతను చాటారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ కార్యకర్తలు చురుగ్గా పాల్గొన్నారు. రోగులు ఈ సేవలను హర్షంతో స్వీకరించారు. తుమ్మల యుగంధర్ ఆలోచనలకు అనుగుణంగా సేవా దృక్పథం కొనసాగిందని తెలిపారు.బాధలో ఉన్నవారికి భరోసా ఇవ్వడమే లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ చర్యలు నాయకుడి మనసు ఎంత విశాలమో చూపించాయి.ప్రజాసేవే రాజకీయ లక్ష్యమని తుమ్మల యుగంధర్ నమ్మకం అని కార్యకర్తలు చెప్పారు.జన్మదినం సేవా దినంగా మారింది.

### అనాథాశ్రమాల్లో దుస్తుల పంపిణీ

ఖమ్మం నగరంలోని అనాథాశ్రమాల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. తుమ్మల యుగంధర్ జన్మదిన సందర్భంగా పిల్లలకు దుస్తులు పంపిణీ చేశారు. చిన్నారుల ముఖాల్లో చిరునవ్వులు వికసించాయి. ఈ దృశ్యాలు హృదయాలను తాకాయి. అనాథ పిల్లల సంక్షేమంపై తుమ్మల యుగంధర్ చూపే శ్రద్ధను గుర్తు చేశారు.సమాజంలోని బలహీన వర్గాల పట్ల ఆయనకు ఉన్న బాధ్యతను చాటారు. సేవా కార్యక్రమాలే నిజమైన వేడుకలని కార్యకర్తలు అభిప్రాయపడ్డారు.పిల్లలు నాయకుడికి కృతజ్ఞతలు తెలిపారు. తుమ్మల యుగంధర్ పేరు సేవతో ముడిపడిందని స్పష్టం అయింది. జన్మదినం సామాజిక బాధ్యతను గుర్తుచేసింది.

### అన్నదానంతో ప్రజల హృదయాల్లో స్థానం

తుమ్మల యుగంధర్ జన్మదిన సందర్భంగా భారీగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో ప్రజలకు భోజనం అందించారు.వందలాది మంది ఈ అన్నదానంలో పాల్గొన్నారు.ఆకలితో ఉన్నవారికి తృప్తినిచ్చేలా ఏర్పాట్లు చేశారు. అన్నదానం మహాదానం అనే భావనను ముందుకు తీసుకొచ్చారు. తుమ్మల యుగంధర్ సేవాభావానికి ఇది నిదర్శనంగా నిలిచింది. నాయకుడి జన్మదినం ప్రజల పండుగగా మారింది.రాజకీయానికి మానవత్వం జోడించిన నేతగా ఆయనను కొనియాడారు. కార్యకర్తలు ఈ కార్యక్రమాలను గర్వంగా నిర్వహించారు. తుమ్మల యుగంధర్ ప్రజల గుండెల్లో మరింత స్థిరపడ్డారు.

### యువతకు ఆదర్శంగా తుమ్మల యుగంధర్

ఖమ్మం నగరంలో జరిగిన వేడుకలు యువతకు ప్రేరణగా నిలిచాయి. తుమ్మల యుగంధర్ నాయకత్వ లక్షణాలను పలువురు ప్రశంసించారు. ప్రజలకు దగ్గరగా ఉండే నేతగా ఆయనను అభివర్ణించారు. సేవ, సమర్పణ, నిబద్ధత ఆయన ప్రత్యేకతలుగా పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి బలమైన స్తంభంగా తుమ్మల యుగంధర్ ఎదిగారని అన్నారు.యువత రాజకీయాల్లో బాధ్యతగా పనిచేయాలని ఆయన చూపే మార్గం ఆదర్శమన్నారు. జన్మదిన వేడుకలు ఆ విశ్వాసాన్ని మరింత బలపరిచాయి. పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం రెట్టింపు అయింది. తుమ్మల యుగంధర్ భవిష్యత్ రాజకీయ ప్రస్థానంపై ఆశలు వ్యక్తమయ్యాయి. ఖమ్మం ప్రజలు ఆయనతో మరింత ముందుకు సాగాలని కోరుకున్నారు.

### సేవతో స్మరణీయమైన జన్మదినం

మొత్తంగా తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు ఖమ్మంలో సేవా సంబరాలుగా నిలిచాయి.రాజకీయ వేడుకలకు భిన్నంగా సామాజిక కోణాన్ని చాటాయి.ప్రజల మన్ననలు పొందే విధంగా కార్యక్రమాలు సాగాయి. కాంగ్రెస్ పార్టీకి ఇది శక్తివంతమైన ప్రదర్శనగా మారింది. తుమ్మల యుగంధర్ పేరు ప్రతి కార్యక్రమంలో ప్రతిధ్వనించింది.నాయకుడి గొప్పతనం ప్రజల మధ్య చర్చనీయాంశమైంది. సేవే నిజమైన రాజకీయమని మరోసారి నిరూపితమైంది.జన్మదినం ప్రజలతో మమేకమయ్యే వేదికగా నిలిచింది. ఖమ్మం నగరానికి ఈ రోజు ప్రత్యేక గుర్తింపునిచ్చింది.తుమ్మల యుగంధర్ జన్మదినం చిరస్మరణీయంగా నిలిచింది. బుధవారం ఉదయం తుమ్మల క్యాంపు కార్యాలయంలో ని తుమ్మల యుగంధర్ గారికి ఖమ్మం లోని పురోహితులు వచ్చి ఆశీర్వచనాలు ఇచ్చిరు.అదేవిధంగా నగరంలోని లక్ష్మీ నరసింహ స్వామి గుట్టమీద ఖానాపురం లోని అభయ వెంకటేశ్వర స్వామి టెంపుల్ లో మరియు వీడీయోస్ కాలనీలో గల సాయిబాబా మందిరములో మరియు కన్యకా పరమేశ్వరి దేవాలయంలో యుగంధర్ వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించినారు.నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో మెగా రక్త దాన శిబిరం యూత్ కాంగ్రెస్ నాయకులు అధ్వర్యంలో నిర్వహించారు.వందలమంది యువత రక్త దానం చేశారు.అభిమానం ను చాటుకున్నారు.తుమ్మల క్యాంపు కార్యాలయంలో ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు ఆధ్వర్యంలో కూరపాటి ప్రదీప్ యుగంధర్ జన్మ దినం సందర్భంగా ఒక సంవత్సరం ఐ ఎన్ టి యు సి ఆటో యూనియన్ కార్మికులకు 50/. రాయితీతో హెల్త్ కార్డ్ లను తుమ్మల యుగంధర్ చేతుల మీదుగా పంపిణీ చేసారు.అదేవిధంగా కాల్వోడు లో నాలం సతీష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి విచ్చేసి ప్రారంభించిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు తుమ్మల యుగంధర్ ఈ కార్యక్రమంలో జిల్లా నగర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



